ఎడిటర్ : గడ్డం నాగరాజు గౌడ్

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460


హైదరాబాద్ సంపుటి :2, సంచిక:322 గురువారం 12జూన్, 2025 పేజీలు :6 వెల రూ :5

### బడిగంటలు మోగే వేళ.........

# తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు

మోగిన బడి గంట..
సమస్యల గుదిబండ !
సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఆర్థిక కష్టాలు
ప్రైవేటు పాఠశాలల్లో దోపిడీ షురూ
పుస్తకాల ధరల మోత... ఫీజుల బాదుడు
పాఠశాలలోనే పుస్తకాలు, డ్రెస్సులు, టై, బెల్టుల వ్యాపారం
ఫీజుల నియంత్రణకు చర్యలేవి
నేటి నుండి ప్రారంభం కానున్న పాఠశాలలు
ప్రైవేటు వైపు కన్నెత్తి చూడని విద్యాశాఖ అధికారులు
నేటి నుండి ప్రారంభం కానున్న పాఠశాలలు






**వరంగల్ /నల్లబెల్లి, జూన్ 11, తరంగాలు:** జూన్ అంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు ప్రారంభమవుతాయి. ఈ నెల 12 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. జూన్ నెల వచ్చిందంటే చాలు తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరిగెడతాయి. నేటి నుండి పాఠశాలలు పున: ప్రారంభం. కానున్నాయి. పాఠశాలలు తెరుచుకోనున్నాయని.. ఫీజులు కట్టాలని విద్యా సామగ్రి కొనుగోలు చేయాలని పాఠశాలల యాజమాన్యాలు వెంటాడుతుండడంతో పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. అప్పుడే కొత్త పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సామగ్రి కొనాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారు. పాఠశాలలో ప్రత్యేక క్లాసులు, స్కిల్స్ డెవలప్మెంట్, జనరల్ నాలెడ్జ్, డిజిటల్ క్లాసుల పేరిట ఫీజులను దండుకుంటుడడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు విలవిలాడుతున్నారు. ప్రైవేట్ యాజమాన్యాల ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలు తెరిచి ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు, డ్రెస్సులు, టై, బెల్టులు పాఠశాలల్లోనే విక్రయిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత విద్యాశాఖ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది.. జూన్ వస్తుందంటే తల్లిదండ్రుల్లో దడ మొదలవుతుంది. ఖర్చు భారంగా మారిన పిల్లల భవిష్యత్ కోసం వెచ్చించక తప్పదని భావించి ఖర్చులకు వెనుకాడడం లేదు. సామాన్య, మధ్య తరగతి వారు ప్రైవేటు ఉద్యోగులు ఇందు కోసం కొన్ని నెలల నుంచే తమ ఖర్చులను తగ్గించుకోవడంతోపాటు ఇతర పనుల కోసం డబ్బులను వెచ్చించకుండా వాయిదా వేసుకుంటున్నారు. ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, బుక్కులు, లంచ్‌బాక్సులు వంటి ఖర్చులకు అప్పుల కోసం పరిగెత్తే పరిస్థితులు నెలకొన్నాయి.. ఇప్పటికే పుస్తకాలు అందుబాటులోకి రాగా జిల్లాలోని మండలాలకు సైతం తరలించారు
యూనిఫాం.. ఇతర ఖర్చుల భారం పాఠశాలలు తెరుచుకోవడంతోనే ఫీజులు 2



### కాళేశ్వరంపై అసలు విషయాలు

# బయటపెడతా

●తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను ●తెలంగాణకు ప్రథమ శత్రువు కెసిఆర్ కుటుంబమే ●తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డం ●హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు ●మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,జూన్11తరంగాలు::** తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం 2

### కాళేశ్వరంతో కరువును

# తరిమిన నేత

తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శనికుడు
ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
తెలంగాణ సాధించిన నేతగా..సస్యశ్యామలం చేసిన నేతగా గుర్తింపు
చరిత్రలో కెసిఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది
కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేదు
మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,జూన్11తరంగాలు:** కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేదని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో 2

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు
ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్
ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ
కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్



2

# కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా



**మొదటిపేజీ తరువాయి** డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# మొగిన బడి గంట..సమస్యల గుదిబండ !



**మొదటిపేజీ తరువాయి** చెల్లించడం ఒక భారమైతే ఇతర ఖర్చులు ఇబ్బందులకు గురి చేస్తాయి. పిల్లలను పాఠశాలలకు పంపించడానికి యూనిఫాం ఇతర సామగ్రి కొనుగోలు కష్టంగా మారుతుంది. పుస్తకాలు, డ్రెస్‌లు, షూ, సాధారణ దుస్తుల ఖర్చు, బస్సు ఫీజు ఇలా అనేక విషయాలపై తల్లిదండ్రులు లెక్కలు వేసుకుంటారు. కొన్ని పాఠశాలల్లో బయట నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు కొనుగోలుకు ఒప్పుకోరు. పాఠ్యపుస్తకాలు, బ్యాడ్జీలు, పాఠశాలల్లోనే కొనుగోలు చేయడంతో కనీసం ఉద్దెర పొందే పరిస్థితి ఉండదు. యాజమాన్యాలు నిర్ణయించిన రేటుకు తీసుకోవడానికి కూడా పిల్లల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు.

### పాఠశాలలోనే యథేచ్ఛగా పుస్తకాలు, డ్రెస్సులు, టై, బెల్టుల విక్రయాలు..

నల్లబెల్లి మండల కేంద్రంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలో పుస్తకాలు, యూనిఫాం, టై, బెల్టులు, బ్యాడ్జీలను విక్రయించవద్దని, అన్ని తమ పాఠశాలలోనే కొనాలని నిబంధన పెట్టవద్దని ప్రభుత్వం తెగేసి చెబుతున్నా ప్రైవేటు ఆగడాలకు అడ్డూ, అదుపు లేకుండా పోతుందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలోనే యథేచ్ఛగా వ్యాపారం కొనసాగిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని, ప్రైవేటు పాఠశాలల యాజమానులు ఇచ్చే కాసుల కోసం ఆశపడకుండా ప్రైవేటు పాఠశాలలో సాగుతున్న పుస్తకాలు వ్యాపారాలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

### ప్రతీ ఇంటికి అదనంగా రూ.50 వేల ఖర్చు

జూన్‌లో విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందటేనే ప్రతీ ఇంటిలో ఎల్‌కేజీ నుంచి పదోతరగతి, ఇంటర్మీడియట్ వరకు టర్మ్‌ఫీజులు, బస్సు రవాణాతోపాటు ఇతర ఖర్చులు కలిపితే రూ.15 వేల నుంచి రూ.50 వేల వరకు ఖర్చవుతుంది. జిల్లాలోకి కార్పొరేట్ పాఠశాలలు రావడంతో పిల్లల చదువుల కోసం మధ్య తరగతి కుటుంబాలు కూడా మొగ్గు చూపుతున్నాయి. ఇంజనీరింగ్ చదవాలంటే కళాశాలల్లో ఫీజురీయింబర్స్‌మెంట్ మినహాయించిన కళాశాలల ఫీజులు లక్షల్లోనే ఉన్నాయి. మరోవైపు హాస్టల్ ఫీజులు అదనపు భారం ఉంటాయి. ప్రైవేటు పాఠశాలల్లో స్కూల్ ఫీజులు వేలల్లో ఉన్నాయి. దీనికి తోడు ఈవెంట్స్ పేరుతో ఆదనపు వసూళ్లు కూడా ఉన్నాయి. పుస్తకాలతోపాటు బ్యాగ్‌లు టిఫిన్ బాక్సుల రేట్లు మండి పోతున్నాయి.

# మధ్యాహ్న భోజనంలో తగిన జాగ్రత్తలు పాటించాలి



**వర్ధన్నపేట జూన్11తరంగాలు:**:ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వర్ధన్నపేట మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్, వర్ధన్నపేట, ఇల్లంద కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం విజయ, రంగా అనిల్ కుమార్ లు అన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నందున బుధవారం మండలంలోని ఇల్లంద ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో వర్ధన్నపేట ఇల్లంద కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిసి హెచ్ వర్కర్స్, వంట ఏజెన్సీ నిర్వాహకుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని సూచించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం మాత్రమే భోజనం తయారు చేయాలని అన్నారు. వంట వండే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని వంట రూమ్, వంట పాత్రలు, కూరగాయలు బియ్యం శుభ్రంగా ఉండే విధంగా చూడాలని అన్నారు. మధ్యాహ్నం భోజనం లో ప్రతిరోజు ఆకుకూరలు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సంవత్సరంలో ఒక్క ఏజెన్సీ మాత్రమే వంట నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు జలుబు దగ్గు జ్వరం వంటి అనారోగ్యంతో వంట చేయకూడదన్నారు. ప్రత్యామ్నాయంగా మరొకరిని ఏర్పాటు చేసుకొని వంట నిర్వహణ చూడాలని అన్నారు. ఉపాధ్యాయులు మధ్యాహ్నం భోజనం కోసం ప్రత్యేకంగా ఒకరు ఇన్చార్జి బాధ్యతలు తీసుకొని ప్రతిరోజు. లాగు రిజిస్టర్, టేస్ట్ రిజిస్టర్ రికార్డు నిర్వహణ తప్పకుండా నమోదు చేయడంతో పాటు వంట పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. స్టూడెంట్ ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ కు, లాగ్ రిజిస్టర్ కు వంట హాజరు నమోదుకు సరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రమేష్, వేణు, బండ రమేష్, బ్యూలా బెట్రీస్, ప్రసన్న, ఎస్ రాజయ్య, గణేష్, సర్వర్ సుల్తానా, వంట ఏజెన్సీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

**హైదరాబాద్,జూన్11తరంగాలు:** క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్లుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

# కాళేశ్వరంతో కరువును తరిమిన నేత



**మొదటిపేజీ తరువాయి** కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్

## హెచ్ఐవితో జీవిస్తున్న పిల్లలకు అండగా

# లోడీ సాంఘిక సేవ సంస్థ





**320మంది విద్యార్థులకు ఎడ్యుకేషన్ సపోర్ట్ ,న్యూట్రీషియల్ సపోర్ట్ అందజేత**
**లోడీ సాంఘిక సేవా సంస్థ అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు వినియోగించుకొని సమాజంలోని మరికొందరికి సహాయం చేసే స్థాయికి ఎదగాలి**
**లోడీ సాంఘిక సేవ సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి**




**వరంగల్ జూన్ 11,తరంగాలు:** హెచ్ఐవితో జీవిస్తున్న పిల్లలు మరియు కరోనాలతో మృతి చెందిన వారి పిల్లలకు లోడి సాంఘిక సేవా సంస్థ అండగా ఉంటూ వారిని హక్కున చేర్చుకుంటుందని లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి అన్నారు.బుధవారం కాజీపేట ఫాతిమా నగర్లోని లోడీ సాంఘిక సేవా సంస్థ కార్యాలయంలో 320మంది విద్యార్థులకు ఎడ్యుకేషన్ సపోర్ట్ ,న్యూట్రీషియల్ సపోర్ట్ ను లోడీ సాంఘిక సేవ సంస్థ ఆధ్వర్యంలో ఫాదర్ ఇన్నారెడ్డి చేతుల మీద అందజేశారు. ఈ సందర్భంగా ఫాదర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు పున ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రతి సంవత్సరం జూన్ మాసంలో విద్యార్థులకు ఎడ్యుకేషన్ సపోర్ట్ ,న్యూట్రీషియల్ సపోర్ట్ అందజేయడం జరుగుతుందన్నారు. ఎడ్యుకేషన్ సపోర్ట్ తో పాటు 2500 విలువచేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. హెచ్ఐవితో జీవిస్తున్న పిల్లలకు లోడీ సాంఘిక సేవా సంస్థ వెన్నుదన్నుగా నిలుస్తుంది అన్నారు. చదువుతూనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. లోడీ సాంఘిక సేవా సంస్థ అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు వినియోగించుకొని సమాజంలోని మరికొందరికి సహాయం చేసే స్థాయికి ఎదగాలని కోరారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడానికి లోడీ సాంఘిక సేవా సంస్థకు సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీరబాబు, సురేష్, శిరీష,అనిత,తదితరులు ఉన్నారు.

# నాటు సారా తయారు కేంద్రాలపై దాడులు





**ఎక్సైజ్ దాడుల్లో 400 లీటర్లు బెల్లం పానకం,10 లీటర్ల నాటు సారా పట్టివేత..**
**ఎక్సైజ్ శాఖ సిఐ వెంకట్ రెడ్డి**

**కల్వకుర్తి.జూన్ 11తరంగాలు ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి ఎక్సైజ్ పరిధిలో కమల్ పూర్, గోకారం, చారగొండ పలు గ్రామాలలో నాటు సారాతయారుకేంద్రాలపైఅకస్మాత్తుగా దాడులు జరిపి 400 లీటర్ల బెల్లం పానకం, 10 లీటర్ల నాటు సారాను ధ్వంసంచేయడంజరిగింది,అంతేకాకుండా ఒక కేసు నమోదు చేసినట్టుగా,చారగొండ గ్రామంలో గీత కార్మిక లైసెన్స్ కలిగిన కొందరు వ్యక్తులు అక్రమంగా నాటు సారాను తయారు చేస్తున్నారని సమాచారం మేరకుఅట్టి వ్యక్తుల యొక్క లైసెన్సు రద్దుచేసి కేసు నమోదు చేసినట్టుగా ఎక్సైజ్ శాఖ అధికారి సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు,ఈ దాడులలో ఎన్ ఫోర్స్ మెంట్ మహబూబ్ నగర్ కల్వకుర్తి ఎక్సైజ్ టీంలు సంయుక్తంగా దాడులు నిర్వహించారు,ఈ దాడులలో ఎక్సైజ్ శాఖ సిఐ వెంకట్ రెడ్డి, ఎస్సై.నాగరాజు,సిబ్బంది దూద్యా. మహేష్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**రైతుల సమస్యల మీద డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ శంకరయ్యకు అందజేత.**
**రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలి**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య**




**జఫర్గడ్ ప్రతినిధి, జూన్ 11,(తరంగాలు)** :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శంకరయ్యకు రైతుల సమస్యలు, రైతులకు ఇచ్చిన హామీలు పరచాలని డిమాండ్ చేస్తూ, మీద డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కార్యాలయం ధర్నా నిర్వహించారు. ధర్నా ఉద్దేశించి సోమయ్య మాట్లాడుతూ దేశ రైతాంగాన్ని కి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా రైతులకు రుణ విముక్తి చేసి, రుణ విమోచన చట్టం తేవాలని అన్నారు. కిసాన్ సామాన్ నిధులు సంవత్సరానికి 10000 పెంచాలని అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు, వ్యవసాయ ప్రవేట్ మార్కెట్ల ముసాయిదా వెనక్కి తీసుకోవాలన్నారు. రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. 2014 నుండి రైతులు తీసుకున్న రుణమాఫీ రెండు లక్షలు వెంటనే మాఫీ చేయాలని అన్నారు. రైతులకు వెంటనే రుణం కేల ఫైనాన్స్ ప్రకారం వెంటనే ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, నాయకులు కాట సుధాకర్, ఎండి శివసుద్దిన్, వేల్పుల పెద్ద రాములు, కన్నెబోయిన నాగయ్య, అజయ్, కొమురన్న, రాజయ్య, కొమురన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**పేదవారి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యం**
**యాసాడి బాలాజీ రెడ్డి**



**మహబూబాబాద్ ప్రతినిధి,జూన్11,(తరంగాలు )**కేసముద్రం మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు అధికారులు హౌసింగ్ ఏఈ అభినయ్ గ్రామ కార్యదర్శి షబ్బీర్ మధు నాయుడులు ఐదు కుటుంబాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి యాసాడి బాలాజీ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇంద్రమ్మ గృహ నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని గత పది సంవత్సరాల పరిపాలనలో ఏ నాయకుడు ఒక్క పేదవాడికి ఇల్లు కట్టివ్వలేదని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రతి పేదవాడికి పక్క ఇందిరమ్మ గృహాలు నిర్మించి తీరుతున్నారని కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రతి పేదవాడు గృహాలు నిర్మించుకొని నిరుపేదల సొంత ఇల్లు సహకారం నెరవేరిందని వారు అన్నారు . ఈ యొక్క కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్ నాగెల్లి వెంకన్న మేడి కనకతార భూక్య వినోద మాజీ సర్పంచ్ నాగెల్లి శ్రీనివాస్ . కాంగ్రెస్ పార్టీ నాయకులు భూలోక రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ దామోదర్ సీఏ ఎడ్ల రవి గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడి బడి గంట మోగిందోచ్

**అమ్మ మాట అంగన్వాడి బాట.. తొలి ఓడి అమ్మ ఒడి అంగన్వాడి బడి**



**పరకాల ఆర్సి జూన్11 తరంగాలు:** హన్మకొండ జిల్లా ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్ నడికుడ మండలం నర్సక్క పల్లె గ్రామం బడి గంట మోగింది అంగన్వాడీ కేంద్రాలలో నర్సరీ ఎల్కేజీ మరియు యూకేజీ పిల్లలకు అడ్మిషన్లు ప్రారంభమైనవి తెలుగు ఇంగ్లీషు పూర్వ గణిత పూర్వపటన సృజనాత్మకత ఆటలు పాటలతో విద్య విధానం ఈరోజు అంగన్వాడి సెంటర్లలో ఫుడ్ మెనూలో ఎగ్ బిర్యానీ ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ టీచర్స్ పి సరిత కోడెపాక సుప్రియ బి రజిని కుమారి ఎం లక్ష్మి ఆయాలు రాధ వనజ ముత్యాలు రమ గర్భిణీలు బాలింతలు పిల్లలు పాల్గొని విజయవంతం చేశారు

## లైంగిక వేధింపుల నిరోధక చట్టం పై అవగాహన సదస్సు

**గోడప్రతిని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**




**ఖమ్మం జిల్లా బ్యూరో/జూన్ 11(తరంగాలు)** మహిళా సాధికారత కేంద్రం ఖమ్మం జిల్లా అధ్వా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేదింపుల నిరోధక చట్టం పై అవగాహనకు రూపొందించిన గోడ ప్రతులు,కరపత్రాలను బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,ఆదనపు కలెక్టర్ లు డా.పి.శ్రీజ,పి.శ్రీనివాసరెడ్డి లతో కలిసి అవిష్కరించారు.కలెక్టరేట్,ప్రభుత్వ కార్యాలయాలలో మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసే ఫిర్యాదుల స్వీకరణ పెట్టెలను కలెక్టర్ పరిశీలించారు.మహిళాల భద్రత కోసం లైంగిక వేదింపుల చట్టం మహిళలు పనిచేసే ప్రదేశంలో మగవారు అనుచితంగా ప్రవర్తించడం,లైంగిక దాడులు,అవాంచనీయ,అసాంఘిక ప్రవర్తన ద్వారా వేధించిన వారి పట్ల ఈ చట్టం వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు.మహిళల ఫిర్యాదుల కోసం కలెక్టరేట్ గ్రౌండ్,ఫస్ట్,సెకండ్ ఫ్లోర్లలోని టాయిలెట్ల వద్ద ఫిర్యాదు స్వీకరణ పెట్టెలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు.హెల్ప్ లైన్ 181 నెంబర్ ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ కమిటీ చైర్ పర్సన్ భారత రాణి,జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి,జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణు చందన,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ ను కలిసిన నాగుర్ల



**పరకాల ఆర్ సి జూన్ 11 తరంగాలు:** హైదరాబాదులో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ కే. వాసుదేవ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బీరెల్లి భరత్ కుమార్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అమ్మా మాట అంగన్వాడీ బాట





**పాలేరుఆర్సీ11జూన్(తరంగాలు).** తిరుమలాయ పాలెం ప్రాజెక్ట్ నాయకన్ గూడెం సెక్టార్ రాజుపేట అంగన్వాడీ బాట ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో డి డెబ్యూ ఒ ఆదేశానుసారం అమ్మ మాట -అంగన్వాడి బాట ర్యాలీ నిర్వహించడం జరిగింది... అంగన్వాడి కేంద్రం పునః ప్రారంభం కార్యక్రమాన్ని నిర్వహించాము. అంగన్వాడీ సెంటర్లో లబ్ధిదారులకు ఈ సంవత్సరం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూలో భాగంగా ఎగ్ బిర్యానీ వండి పెట్టడం జరిగింది... ఈ ర్యాలీ కార్యక్రమానికి విచ్చేసిన ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులకు గ్రామ పెద్దలందరికీ సమావేశం నిర్వహించి ప్రీ స్కూల్ మెటీరియల్ ఎగ్జిబిషన్ పెట్టి ప్రీస్కూల్ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమా, రాజుపేట సబ్ సెంటర్ డాక్టర్ స్వప్న, ఏ యన్ మ్ సుజాత,అంగన్వాడీ టీచర్స్ రేణుక హైమ ఆశ వర్కర్ గ్రామంలో ఉన్న పెద్దలు పాల్గొన్నారు..

# శుచి,శుభ్రతతో మధ్యాహ్న భోజనం వడ్డించాలి

**పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి..**
**కూసుమంచి ఎంఈఓ రాయల వీరస్వామి**





**పాలేరు ఆర్సీ 11జూన్ (తరంగాలు).** శుచి, శుభ్రత తో కూడిన మధ్యాహ్న భోజనాన్ని వేడివేడిగా వడ్డించాలని మండల విద్యాధికారి రాయల వీరస్వామి అన్నారు. బుధవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహణ కార్మికులకు, శానిటేషన్ వర్కర్స్, ప్రధానోపాధ్యాయులకు వేరువేరుగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుధ్యం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచా అన్నారు. వంట పాత్రలను వేడి నీటితో కడగాలని తెలిపారు. తాజా కూరగాయలను , ఆకుకూరలను వంటలు వాడాలని తెలిపారు.రానున్నది వర్షాకాలం కాబట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు. నేటి నుంచి పాఠశాలలు ప్రారంభమవుతున్న దృష్ట్యా %శ్రీ% అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు గుణాత్మకమైన నాణ్యమైన విద్య అందించుటకు అందరూ తోడ్పడాలని ప్రధానోపాధ్యాయుల సూచించారు.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెంచుటకు తోడ్పాటు అందించాలని ఆ దిశగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ పాపారావు , సీఆర్పీలు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

## కల్వకుర్తి మున్సిపాలిటీలో

# జాతీయ జెండాకు అవమానం



**కల్వకుర్తి. జూన్ 11. తరంగాలు ప్రతినిధి:** కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాకు అవమానం జరిగింది. జాతీయ జెండా లో ఉన్న మూడు రంగుల త్రివర్ణ పతాకానికి చివరలో చినిగిపోయి ఉన్న కానీ అధికారులు మాత్రం జెండా వైపు కన్నెత్తి చూసే పరిస్థితి కనిపించడం లేదంటున్నారు. కల్వకుర్తి పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి ప్రతిరోజు వస్తూ ఉంటారు. కల్వకుర్తి మున్సిపల్ అధికారులు,సిబ్బంది తరుచూ ఆఫీస్ లో ఉంటారు.అయితే రోజు జాతీయ జెండా రేప రేపలాడుతున్న తీరును చూస్తున్నారు కానీ, జెండా చినిగిపోయి ఉన్నదా లేదా అని మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు.జాతీయ జెండా అని ఆగస్ట్ 15, జనవరి 26 నాడు గౌరవించడం కాదు అని, భారత జాతీయ జెండాను ప్రతీ రోజు గౌరవించుకోవాలని కల్వకుర్తి పట్టణ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.దేశ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా జాతీయ పతాకానికి విలువ లేకుండా పోయిందని కల్వకుర్తి పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## బలహీన వర్గాల బంధువు

# సమ్మయ్య గౌడ్





**మహబూబాబాద్ ప్రతినిధి, జూన్ 11,(తరంగాలు)** కేసముద్రం మున్సిపాలిటీ చైతన్య నగర్ కాలనీకి చెందిన వల్లందాస్ సంధ్య- శ్రీనివాస్ దంపతుల కుమార్తె లు స్వాన్ శ్రీ, హిమాన్ శ్రీ ల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి నూతన పట్టు వస్త్రాలు బహూకరించి చిన్నారులు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సంతోషంతో చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ చిన్నారులను ఆశీర్వదించారు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో కొమ్ము వెంకన్న,కొమ్ము రాహుల్,వల్లందాస్ అనిల్,వల్లందాస్ మహేష్, మహేందర్,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలి






**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం,జూన్ 11,(తరంగాలు)** తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన భూభారతి చట్టంపై బుధవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ మేరకు గ్రామ రైతులు పలుమార్లు ఎంజాయ్మెంట్ సర్వే చేయడం జరిగిందని ఇటీవల మార్చి, ఏప్రిల్, మే నెలలో రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో పకడ్బందీగా ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించారని, సర్వే ప్రకారం తాము సాగు చేసుకుంటున్న భూములకు తెలంగాణ రాష్ట్రంలో నూతన చట్టం భూభారతి ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ రైతులు రెవెన్యూ సదస్సు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధరణి పోర్టల్ ముందు గ్రామ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఉండగా ధరణి లో తమ భూములను అటవీ భూములుగా పేర్కొనడం వల్ల కొత్తగా పటాదారు పాస్ పుస్తకాలు జారీ చేయకుండా నిలిపివేశారని పలుమార్లు ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లడంతో ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించారని ఈ సమస్యను గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించడం లేదని నూతన భూభారతి చట్టంలోనైనా మా ఉమ్మడి నారాయణపురం రెవిన్యూ పరిధిలో సాగులో ఉన్న భూమికి పూర్తిస్థాయిలో ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం సాగులో ఉన్న ప్రతి రైతుకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేయాలంటూ నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ రాగం ఎర్రయ్య,కు గ్రామ రైతులందరూ కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతూ నారాయణపురం గ్రామ భూ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పాసుపుస్తకాలు జారీ చేయుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ యం ఏ.మజీద్, ఏ ఎస్ ఓ ఎన్ వేణు, జూనియర్ అసిస్టెంట్ ఎ .సుధాకర్, రికార్డు అసిస్టెంట్లు ఎస్. నాగలక్ష్మి, టి .సుహాసిని, ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ యం. మధు, పంచాయితీ కార్యదర్శులు నిరంజన్ రెడ్డి, విజేత, నివాస్, మాజీ ఎంపీటీసీ ధారావత్ రవి నాయక్, మాజీ సర్పంచులు పూకంటి సారంగ రెడ్డి, పందుల లక్ష్మీపతి, గ్రామ పెద్దలు, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి సెంటర్లో ఎగ్ బిర్యానీ మెనూ ప్రారంభం





**పరకాల ఆర్ సి జూన్ 11 తరంగాలు:** ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్, పరకాల మండలం,నాగారం సెక్టార్ సూపర్వైజర్ రాణి ఆధ్వర్యంలో నాగారం అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు ఎగ్ బిర్యానీ పంపిణీ కార్యక్రమం లో యంపీడీఓ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అంగన్వాడీ సెంటర్ తనఖీ కి వెళ్ళగా అక్కడ ఒక పాప మాకు రోజూ పప్పుచారుతో తినబుద్ది కావడం లేదని చెప్పగా పేద పిల్లల కోరిక మేరకు రాష్ట్రం లోని అన్ని అంగన్వాడీ సెంటర్ లలో వారానికి రెండు రోజులు ఎగ్ బిర్యానీ ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.అనంతరం అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నాగారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు కలిసి అంగన్వాడీ బడిబాట ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటింటి సర్వే నిర్వహించి రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలు అందరూ అంగన్వాడికి రావాల్సిందిగా అంగన్వాడీ ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా పాఠశాలలుగా మార్చి అందిస్తున్నటువంటి సేవలు గురించి మహిళా సంఘం సభ్యులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. బుధవారం రోజున మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ నుండి ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణీ బాలింతలకు ప్రీస్కూల్ పిల్లలకు అందిస్తున్న భోజనంలో ఇకనుండి వారానికి రెండు రోజులు ఎగ్ బిర్యానీ అందించాలని ప్రభుత్వాన్ని నిర్ణయించింది బుధవారం రోజున నాగారం సెక్టార్ నాగారం గ్రామంలో పరకాల ఎంపీడీవో ఆంజనేయులు సమక్షంలో గర్భిణీ బాలింతలకు పిల్లలకు ఎగ్ బిర్యానీ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి దేవేందర్ రెడ్డి, ఐకెపిసిసి రమాదేవి, అంగన్వాడీ టీచర్లు ప్రసన్న, రమాదేవి ,కవిత ,శ్రీలత, లక్ష్మి ,రజిత, వివో ఏ విజయ, శారద అంగన్వాడి హెల్పర్స్ మహిళా మండలి సభ్యులు, కమిటీ సభ్యులు యాభై మంది హాజరు కావడం జరిగింది

## నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న

# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, జూన్ 11, (తరంగాలు):** మండల కేంద్రంలోని వడ్డెగూడెం లో కాంగ్రెస్ నాయకులు బోరిగం నర్సింగం- రజిత కూతురి వస్త్రలంకరణ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య,మాజీ ఎంపీటీసీ మంచాల భారతమ్మ హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు మండల ముఖ్య నాయకులు హాజరయ్యారు

### తెలంగాణ నీటి గోస తీర్చిన

# మహానేతపై విచారణలా...?

### మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట జూన్ 11 తరంగాలు :** తెలంగాణ రైతుల ప్రజల నీటి గుస తీర్చిన మహానేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై విచారణలా అంటూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. బుధవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు కాగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పత్రిక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు వేధింపుల కోసమే కమిషన్ విచారణలు చేపడుతున్నారని కేసీఆర్ పై అవినీతి కుట్రలు చేస్తున్న రేవంత్ సర్కారుకు కాలం చెల్లిందని జోస్యం చెప్పారు. తెలంగాణ కరువును తీర్చిన జీవధార కాళేశ్వరం ప్రాజెక్టు అని తెలంగాణ జాతిపిత ఉద్యమ నేత కేసిఆర్ విచారణకు పిలవడం అంటే ఇది తెలంగాణకు చీకటి రోజు అని అభివర్ణించారు. కాళేశ్వరం తో కరువు నేలను సస్యశ్యామలం చేసిన గొప్ప నేత కేసిఆర్ పై విచారణ చేపట్టడం అంటే రేవంత్ రెడ్డి కక్ష సాధింపు వైఖరి తెలంగాణ ప్రజలకు స్పష్టంగా కనబడుతుందని అన్నారు. కాళేశ్వరం గురించి అవగాహన లేని దద్దమ్మలు కాంగ్రెస్ నేతలని దుమ్మెత్తి పోశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగు తాగునీరు అందుతుందని తెలంగాణను పచ్చని మాగానంగా మార్చిన భగీరథుడు కేసీఆర్ అని కొనియాడారు. దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణను కేసీఆర్ నిలిపాడని కేసీఆర్ పేరును మసకబార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్వప్రయత్నం చేస్తున్నాడని కానీ అది కుదరదని రేవంత్ తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. రాజకీయ కక్ష సాధింపులు వేధింపులు, లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నాడన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని తర్వాత ప్రభుత్వాన్ని గొప్పగా నడిపిన వ్యక్తి కేసీఆర్ అని స్వరాష్ట్ర సాధన, సాధించిన తెలంగాణలో ప్రజలకు సంక్షేమం మరియు అభివృద్ధి అందించి తెలంగాణను దేశంలోనే అన్ని రంగాలలో నెంబర్ వన్ గా నిలిపిన నేత కేసిఆర్ అని అన్నారు. 60 ఏళ్లలో తెలంగాణను అరిగోసలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బతుకు మార్చిన కేసీఆర్ పై విచారణకు పిలవడం అంటే ఇది నిజంగా హేయమైన చర్య అన్నారు. ముమ్మాటికి కాళేశ్వరం తెలంగాణ జీవధారనే అని అన్నారు. యావత్ తెలంగాణ సమాజం రైతన్నలు నేడు కేసీఆర్ కి మద్దతుగా నిలుస్తున్నారని తెలంగాణ దిశా దశను మార్చిన కేసీఆర్ ను వారి స్థాయిని తగ్గించే కుట్ర జరుగుతుందన్నారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ స్థాయి మరింత పెరుగుతుందే తప్ప తగ్గదుగాక తగ్గదని అన్నారు. కమిషన్ ముందు వాస్తవాలను కెసిఆర్, హరీష్ రావు లు స్పష్టంగా తెలియజేశారని రేవంత్ సర్కారుకు కాలం చెల్లిందని ఆరు గ్యారెంటీ లు అమలు చేయకుండా కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నాడు అన్నారు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కుంటి సాకులు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ కు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.

# ఇందిరమ్మ రాజ్యాంలో పేదలకు న్యాయం

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్..**



**చెన్నారావుపేట జూన్ 11 (తరంగాలు):** చెన్నారావుపేట మండలం ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు..కాంగ్రెస్ తోనే పేదింటి కళ సాకారమవుతుందనిఅన్నారు...మండలంలోని లింగగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేద వాడి కళ నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అర్హులైన ప్రతి పేద వాడికి ఇల్లు తప్పకుండా 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని అన్నారు..ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు లింగ గిరి మాధారపు రాము సదయ్య నరేష్ యాకయ్య ప్రేమ్ కుమార్ ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్ళ నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దేన రమేష్ గ్రామ అధ్యక్షులు చిందం కుమార్ వట్టే తిరుపతి రెడ్డి మాజీ సర్పంచ్ లు మాధారపు భాస్కర్ గణేష్ యువ నాయకులు మాధరపు చరణ్ వట్టే శ్రీనివాస్ రెడ్డి కర్నాకర్ రెడ్డి కరుణాకర్ సుదర్శన్ రెడ్డి వెంకన్న ప్రభాకర్ సోమయ్య కొమ్మాలు చీకటి రాజు రవి కిరణ్ రెడ్డి



వెంకన్న యాకంబరం నరేష్ సుధాకర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా

# న్యాయబద్ధంగా వ్యాపారం నిర్వహించాలి

**కల్తీలేని,నాణ్యమైన ఉత్పత్తులకు కేరాఫ్ గా మహిళా మార్ట్ నిలవాలి**

**ఖమ్మం మహిళా మార్ట్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**




**ఖమ్మం జిల్లా బ్యూరో/జూన్ 11(తరంగాలు)** ఖమ్మం :ప్రజల్లో విశ్వాసం పెంపోందించేలా న్యాయబద్ధంగా మహిళా సంఘాలు వ్యాపారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం ఖమ్మం నగరంలో ఉన్న మహిళా మార్ట్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు.మహిళా మార్ట్ నిర్వహణలో మహిళలు ఎదుర్కొన్న అనుభవాలను,ఇంకా ప్రభుత్వ పరంగా ఏమైనా సౌకర్యాలు కావాలని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.వ్యాపారం విస్తరించేందుకు కొత్త,కొత్త ఆలోచనలు,కొనుగోలుదారులకు అవసరమైన ఉత్పత్తులను ఉంచే విధంగా ఏర్పాటు చేస్తూ వారి యొక్క సలహాలను తీసుకోవాలని మహిళా సభ్యులకు కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...కల్తీలేని నాణ్యమైన పదార్థాలు సరసమైన ధరలకు ఖమ్మం మహిళా మార్ట్ లో లభిస్తాయనే నమ్మకం ప్రజలలో ఏర్పడుతున్నదని,దానిని నిలబెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు.మన దగ్గర ప్యాకింగ్ కూడా అద్భుతంగా జరుగుతుందని,ఇదే విధానం కొనసాగించాలని అన్నారు.ఖమ్మం మహిళా మార్ట్ లో ఎటువంటి పదార్దాలు విక్రయించాలో జిల్లా మహిళా సమాఖ్యలో చర్చించుకొని మీరు మాత్రమే నిర్ణయించాలని అన్నారు.ఒక ర్యాక్ లో మహిళా సంఘాలు తయారు చేసే పదార్దాలను ప్రత్యేకంగా పెట్టాలని అన్నారు.ఖమ్మం మహిళా మార్ట్ నుంచి వచ్చే లాభాలతో వ్యాపార విస్తరణకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.అనారోగ్యం కల్గించే పదార్దాలు మన మహిళా మార్ట్ లో అమ్మడానికి వీలు లేదని,విస్తరాకులు సన్న రకమైన ప్లాస్టిక్ లేనివి విక్రయించాలని అన్నారు.మహిళలపై అపారమైన నమ్మకంతో అవకాశం కల్పించామని అన్నారు.ఖమ్మం మహిళా మార్ట్ లో స్టాక్ ఎంట్రీ, ఇతర పనులు చేసేందుకు రెండు కంప్యూటర్,ప్రింటర్ లతో ఏర్పాటు చేయాలని,అవసరమైన సామాగ్రిని కలెక్టరేట్ నుంచి అందిస్తామని అన్నారు.బ్యాగ్ డిపాజిట్,పాదరక్షలు కోసం మహిళా ప్రాంగణం బయట ఒక ర్యాక్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఖమ్మం మహిళా మార్ట్ ద్వారా ఇతర లోగో పదార్దాలు అమ్మవద్దని అన్నారు.ఖమ్మం మహిళా మార్ట్ కు మరింత మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు.ఖమ్మం మహిళా మార్ట్ లో ప్లాస్టిక్ కవర్లు కాకుండా క్లాత్ బ్యాగ్స్ వాడాలని అన్నారు.అనంతరం ఖమ్మం మహిళా మార్ట్ లో కొన్ని పదార్థాలు,పిండి వంటలను కొనుగోలు చేసి కలెక్టర్ ఫోన్ పే ద్వారా బిల్ చెల్లించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### భరత దేశంలో విప్లవాలకు నాంది

# పండిట్ రాంప్రసాద్ బిస్మిల్

**డాక్టర్ కందుల నాగరాజు**




**మహబూబాబాద్,ప్రతినిధి, జూన్ 11, (తరంగాలు)** బుధవారం రోజున స్వాతంత్ర్య సమరయోధుడు ,కవి , హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు పండిట్ రాంప్రసాద్ బిస్మిల్ 128వ జయంతిని నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో మానుకోటలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు, మాట్లాడుతూ.స్వాతంత్ర్య కాంక్షకై ఎదురుచూస్తున్న దేశ ప్రజలలో విప్లవ జ్వాలను రగిల్చిన వీరుడు బిస్మిల్ అని, సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్ర్యం రాగలదని నమ్మి అందుకోసం మాత్రివేది (మాతృభూమి యొక్క బలిపీఠం) అనే విప్లవాత్మక సంస్థను ఏర్పాటు చేసి,స్కూల్ టీచర్ అయిన గెండా లాల్ దీక్షిత్తును సంప్రదించాడు.దీక్షిత్ కొంతమంది శక్తిమంతమైన విప్లవకారులతో "శివాజీ సమితి" అనే సాయుధ సంస్థను ఏర్పాటు చేశాడని,1918 జనవరి 28న బిస్మిల్ "దేశవాసియోనికి సందేశం" అనే పేరుతో ఒక కరపత్రాన్ని ప్రచురించి, తన కవిత "మైన్పురి కి ప్రతిజ్ఞ"తో పాటు పంపిణీ చేశాడు. బిస్మిల్ దీక్షిత్ కలిసి మైన్పురి లోబ్రిటిష్ వాడిపై మూడుసార్లు దోపిడీకి పాల్పడి సంపదను కొల్లగొట్టారు, దీంతో బ్రిటిష్ కుక్కలకి కంటి నిండా నిద్రలేకుండాపోయింది. బ్రిటీష్ వాడి అణిచివేతకు గురై గుండెల్లో జ్వాలలు రగులుతున్న ఎందరో వీరులని ఒకటి చేయడం కోసం బిస్మిల్ హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ అను సంస్థను సచింద్రనాథ్ బక్షి, అశ్ఫాకుళ్ళఖాన్ లతో కలిసి స్థాపించాడు. భగత్ సింగ్ చంద్రశేఖర్ ఆజాద్, సుఖ్దేవ్ ,రాజ్గురు వంటి ఎందరో స్వాతంత్ర్య వీరులకు నాంది ఈ సంస్థ, 1925లో బ్రిటిష్ వాడు దేశ సంపదను తరలిస్తున్న సమయంలో బిస్మిల్ తన ప్రాణ స్నేహితుడు అష్ఫాకుల్ల ఖాన్, చంద్రశేఖర్ ఆజాద్ మరి కొందరితో కలిసి కకోరి వద్ద రైలు లో దోపిడీ చేసి సంపదను పేద ప్రజలకు పంచిపెట్టారు, దీంతో బ్రిటిష్ ప్రభుత్వం ఉక్కిరి బిక్కిరి అయింది తద్వారా బ్రిటిష్ ప్రభుత్వం రాంప్రసాద్ బిస్మిల్ పై రాజద్రోహం ముద్రను విధించి ఈ దోపిడిని కకోరి కుట్రగా మార్చారు. కొన్ని నెలల తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం బిస్మిల్ ని ఖైదు చేసింది, బిస్మిల్ (సర్ఫరోషీ కి తమ్మన్నా అబ్ హమారే దిల్ మే హైబీదేఖ్‌నా హై జోర్ కిత్నా బాజూ-ఏ-ఖాతిల్ మే హై)విప్లవం కోరిక మా హృదయాల్లో ఉంది,శత్రువుకు ఎంత బలం ఉందో చూద్దాం అను గేయాన్ని పాడుతూ 19 డిసెంబర్ 1927న యోధుడిలా జీవించిన విప్లవ జ్వాల యోధుడిలా దివికెగసాడని గుర్తు చేస్తూ దేశంలో ప్రతి ఒక్కరూ రాంప్రసాద్ బిస్మిల్ యొక్క బలిదానం గురించి తెలుసుకోవాలని ప్రతి ఒక్కరిని డాక్టర్ నాగరాజు, కోరాడు.ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనగిరి లక్ష్మీనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భూ భారత్ తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం,జూన్ 11, (తరంగాలు)**కసముద్రం మండలంలో మహమ్మద్ పట్నం గ్రామంలో భూభారతి చట్టం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారంలభిస్తుంది అని మండల తహశీల్దార్ వివేక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మహమ్మద్ పట్నం గ్రామాలలోని గ్రామ పంచాయతీల ఆవరణలో ఏర్పాటుచేసిన భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొని రైతులకు భూమి సమస్యలు ఉన్న ఫిర్యాదులను స్వీకరనను పరిశీలించారు.రైతులకు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రైతులు సంబంధించిన సమస్యల్ని నేరుగా సంప్రదించవచ్చు అని సూచించారు.

## అంగన్వాడి కేంద్రంలో అడ్మిషన్లు ప్రారంభం





**మహబూబాబాద్, ప్రతినిధి ,జూన్ 11, (తరంగాలు)**మహబూబాబాద్ అద్దల తండలో మన ఊరు- మన అంగన్వాడి కార్యక్రమం బుధవారం మహబూబాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో "మన ఊరు, మన అంగన్వాడి" కార్యక్రమం సిడిపిఓ శిరీష ఆధ్వర్యంలో వర్కర్స్ అండ్, హెల్పర్స్ ఇంటింటా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు స్కూలుకు దీటుగా,అంగన్వాడి టీచర్లు తమ ఉనికిని కాపాడుకునేందుకు మహబూబాబాద్ సెక్టార్ పరిధిలో చక్కని ఆటలు పాటలు కథలు ఉంటాయని అన్నారు.అలాగే ఉచిత తెలుగు ఇంగ్లీష్ బోధన మానసిక మానసికాఅభివృద్ధిని మేధాశక్తిపెంపొందించే స్వేచ్ఛ కిడ్స్ కేర్ ని తలపించే అమ్మను మరిపించే అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా టీచర్లు అందరూ కలిసి పిల్లల్ని అంగన్వాడీ కేంద్రానికి పంపమని, ఇంటింటా ప్రచారం నిర్వహించారు

# ఆయిల్ పామ్ కొనుగోలు కేంద్రం ప్రారంభం


**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**వరంగల్ ప్రతినిధి, 11 జూన్,తరంగాలు:** ఆయిల్ పామ్ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనర్సంపేట డివిజన్ పరిధిలో ఆయిల్ ఫాం సాగు చేసిన రైతుల కాపుదశకు వచ్చిన వాటి నుండి సేకరించిన గెలలను రైతులు విక్రయించడం కొరకు ఆయిల్ఫాం కంపెనీ తరపున కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట డివిజన్లో ప్రారంభించు కోవడం జరిగిందని, ఇప్పటివరకు సాగు చేసినటువంటి ఆయిల్ ఫామ్ యొక్క సాగు 6000 ఎకరాల వరకు ఉందని, ఇంకా రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు. మార్కెట్ సమస్య, దళారుల సమస్య, కోతుల సమస్య, ధరల సమస్య లేనటువంటి పంట ఆయిల్ పామ్ దీనికి రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెద్ద రైతులు ఎత్తున సాగు చేయాలని కోరారు.

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ**

ప్రతి ఏడాది స్థిరమైన ఆదాయం వచ్చే విధంగా రైతులు ప్రత్నామయ పంటలపై దృష్టి సారించాలన్నారు. ఆయిల్ ఫామ్ పండించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందిన రైతులను ఆదర్శంగా తీసుకొని రైతులు ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ సాగు చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం గెలలు కొనుగోలు చేసిన తర్వాత రైతుకు చెక్కు రూపంలో ప్రభుత్వ నిర్ణయించిన ధర ప్రకారం డబ్బులు చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ రామ్ చరణ్, ఆయిల్ ఇండస్ట్రీస్ జీఎం నారాయణ, డిహెచ్ఎస్ వో జి అనసూయ, ఉద్యాన అధికారులు జ్యోతి తిరుపతి రాకేష్ మరియు రైతులు పాల్గొన్నారు.



# పల్లె దావఖాన ఆకస్మిక తనిఖీ

**డీఎంహెచ్ఓ రవి రాథోడ్**




**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం,జూన్11,(తరంగాలు)** కేసముద్రం మండలం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం తాళ్లపూసపల్లి కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దావఖాన ను బుధవారం డీఎంహెచ్ఓ రవి రాథోడ్ తనిఖీ చేశారు. నేషనల్ క్వాలిటీ అసైన్మెంట్ స్టాండర్డ్స్ సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించి తగు జాగ్రత్తలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నంబికిషోర్, మెడికల్ ఆఫీసర్ కేసముద్రం పి ఎస్ సి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సాజిద్ హుస్సేన్, కేసముద్రం కొప్పు ప్రసాద్, డాక్టర్ స్పందన, స్నేహలత,మాధురి ,ఆశాలు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



**ఖమ్మం జిల్లా బ్యూరో/జూన్ 11(తరంగాలు) :** కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని భయభ్రాంతులకు గురిచేసి కార్పొరేట్లకు భారతదేశ వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్న,ఈ చర్యలను రైతాంగం ముక్తకంఠంతో వ్యతిరేకించాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం ప్రథమ సభ ఖమ్మంలో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సభలో ప్రారంభోత్సవం చేసిన గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో సంపదను సామ్రాజ్యవాదులకు అన్ని వర్గాల ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ప్రధానంగా కార్పోరేట్లు వ్యవసాయ రంగం మీద దృష్టి పెట్టినారు. తమ లాభాల కోసం రైతన్న లను వ్యవసాయ రంగం నుండి దూరం చేయటానికి కుట్రపూరితంగా రైతాంగ వ్యతిరేక చట్టాలు చేస్తున్నారు. వ్యతిరేకించిన రైతాంగం పై అమానుష దాడులు చేస్తారు చేస్తున్నారు కగారు పేరుతో ఆదివాసీలను అమానుషంగా చంపుతున్నారు. నేడు కార్పొరేట్లకు దేశ సంపదను కట్టబెట్టడానికి అన్ని వర్గాల ప్రజలపై హిందూ మతం దాడులు చేస్తున్నారు. ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ పోరాడాలి అందుకు మీ రైతాంగం మీ హక్కుల తో పాటు దేశ ప్రజల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సభలో అఖిల భారత ఐక్య రైతు సంఘం తెలంగాణ అధ్యక్షులు రంగయ్య సంగం ప్రణాళిక నిబంధ నిబంధనలను వివరించారు. ఇంకా ఈ సభలో రైతు సంఘం సీనియర్ నాయకులు గుర్రం అచ్చయ్య ప్రసంగించారు. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా మలీదు నాగేశ్వరరావు కమ కమిటీ నాగేశ్వరరావు ఒగ్గు నాగిరెడ్డి వ్యవహరించారు. ఈ మహాసభ రైతాంగ సమస్యలపై 18 తీర్మానాలు ఆమోదించింది నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నది నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మలీదు నాగేశ్వరరావు కోలేటి నాగేశ్వరరావు ఎన్నికైనారు మహాసభలో 18 మంది జిల్లా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

# భూమిలో తగినంత తేమ ఉంటేనే విత్తుకోవాలి

**జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య,మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి.**



**పాలేరు ఆర్సీ,11 జూన్ ( తరంగాలు) :** .కూసుమంచి మండలంలో పత్తిగింజలు విత్తుకుని రైతులు భూమిలో తగినంత తేమశాతం ఉంటేనే నాటుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య సూచించారు. బుధవారం మండలంలోని పలు విత్తనాల దుకాణాలను ఏడీఏ సరిత, ఏవో వాణి, ఎస్సై నాగరాజు, ట్రైనీ ఎస్సై దివ్యశ్రీ సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి పుల్లయ్య మాట్లాడుతూ విత్తన వ్యాపారులందరూ నిబంధనలు పాటించి వ్యాపారం చేయాలని కోరారు. నకిలీ విత్తనాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిషేధిత విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిల్లుపై తప్పనిసరిగా రైతు సంతకం తీసుకోవాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన బిల్లును, ఆ ప్యాకెట్లను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని రైతులకు తెలియజేయాలని సూచించారు . గ్రామాలలో ఎక్కడైనా ప్రభుత్వ నిషేధించిన బిటి 3 లేదా హెచ్ టీ ప్రత్తి విత్తనాలను సరఫరా చేస్తున్నట్లుగాని, విక్రయించినట్టుగానే సమాచారం అందితే వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. అనంతరం కుసుమంచి రెవిన్యూలోని లోక్యతండా గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా పత్తి విత్తుతున్న వ్యవసాయ క్షేత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సందర్శించి, భూమిలో తగిన తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలను పెట్టాలని సూచించారు. కలుపు యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు సౌమ్య, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.



## పోచారం పంచాయతీ కార్యదర్శి

# జాడ ఎక్కడ...?

**అస్తవ్యస్థంగా పారిశుధ్యం**
**అడిగేవారు లేక ఇష్టారాజ్యం..**
**మండల అధికారుల పర్యవేక్షణ శూన్యం**
**ఆడిందే ఆట...పాడిందే పాటగా విధుల నిర్వహణ**
**పట్టించుకోని ప్రత్యేకాధికారులు**
**ఇష్టారాజ్యంగా విధులకు హాజరు**
**ఆందోళనలో గ్రామస్తులు**






**పాలేరు ఆర్సీ,11 జూన్,తరంగాలు :** గ్రామస్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయపరిచి, సమగ్ర సమాచారం సేకరించి, ప్రజాప్రతినిధులకు అందజేయడానికి, ప్రజలకూ, ప్రభుత్వానికీ వారధిగా ఒక ప్రభుత్వ ఉద్యోగి ఉండాల్సిన అవసరాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయితీకి ఒక గ్రామ పంచాయితీ కార్యదర్శి పదవిని కేటాయించింది. గ్రామ స్థాయిలో అత్యంత ప్రాధాన్యత కలిగిన పంచాయతీ కార్యదర్శి ఎంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సి ఉంది, కానీ కూసుమంచి మండలం, పోచారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి తీరుచూస్తే అందుకు భిన్నంగా ఉంది.

**పారిశుధ్య నిర్వహణ గాలికొదిలి..?**

గ్రామంలో పారిశుధ్య నిర్వహణ గాలికొదిలి తన ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతూ ప్రభుత్వాన్ని, అధికారులను మోసం చేస్తున్నట్లు గ్రామంలో పరిస్థితిని బట్టి చూస్తే ఇట్టే అర్థమవుతుంది. గ్రామస్తులకు మంచినీరు అందించే వాటర్ ట్యాంక్ వద్ద పిచ్చిచెట్లు అల్లుకుని చిట్టడవిని తలపిస్తున్న తీరు పంచాయతీ కార్యదర్శి పనితీరుకు దర్పం పడుతుంది. గ్రామంపట్ల, గ్రామస్తుల పట్ల ప్రభుత్వ అధికారైన పంచాయతీ కార్యదర్శికి ఎంత చిత్తశుద్ధి ఉందో తేటతెల్లం అవుతుంది.

**బోర్డుకే పరిమితమైన క్రీడాప్రాంగణం..**

గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణం బోర్డుకే పరిమితమైనట్లు తెలుస్తుంది. కేవలం బోర్డు ఏర్పాటు చేసి చేతులు దులుపు కున్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పంచాయతీకి కేటాయించిన క్రీడాప్రాంగణం కనీసం వసతులు లేక వెక్కిరిస్తున్నా పంచాయతీ కార్యదర్శి నిమ్మకునీరెత్తినట్లు ఉండటం గ్రామం ప్రజలపట్ల ప్రభుత్వాధికారిగా పంచాయతీ కార్యదర్శి ఎంత బాధ్యతగా వ్యవహరిస్తున్నాడో తెలుస్తుంది.

**అధికారులు చర్యలు తీసుకోవాలి..**

విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శిపై తక్షణమే జిల్లా కలెక్టర్, డీపీవో, మండల అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, గ్రామపంచాయతీలో పాలన గాలికొదిలి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరుపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుని పాలన గాడిలో పెట్టాలని గ్రామస్తుల డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

**మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ**




**చెన్నారావుపేట జూన్ 11 (తరంగాలు)** మండలకేంద్రములోనిచెన్నారావుపేట హైస్కూల్ యందు మండలం లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కు మరియు మధ్యాహ్న భోజన సిబ్బంది కి పి.ఎం.పోషణ కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమంజరిగింది. ఈకార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థులు కు %జూజూ%మధ్యాహ్న భోజనం నుమెనూప్రకారం వడ్డించాలితెలిపారు. మధ్యాహ్న భోజన సిబ్బంది వంట గది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనిఅలాగేవంటపదార్థాలునూనెలు,ఉప్పులు,పప్పులు నాణ్యమైనవిగావుండాలి. మరియుకూరగాయలుఆకు కూరలు తాజాగా వుండాలి. వంట సిబ్బంది కూడాచేతులనుశుభ్రంగా. కడుగుకొని వడ్డించాలి. విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని అలాగే వారం నకు మూడు సార్లు విద్యార్థులకు కోడిగుడ్లు పెట్టాలనిఎం.ఈ.ఓ.తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కు పలు సూచనలుసలహాలు ఇవ్వడంజరిగింది. విద్యార్థులకునాణ్యమైనవిద్యనుఅందించాలనికోరారు. సమయపాలనపాటించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్న భోజన ఇన్చార్జి టీచర్ మధ్యాహ్న భోజనం ను టేస్ట్ చేయాలనితెలిపారు. ఈకార్యక్రమం లో. హైస్కూల్ చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మానుపాటిపాపమ్మ,పాపయ్యపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపెల్లి ప్రభాకర రావు మరియు రిసోర్స్ పర్సన్ జగన్ మోహన్ మరియు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన సిబ్బంది, ఎం.ఆర్.సి.సిబ్బంది, సీఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.

